

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి



శుక్రవారం 15 నవంబర్ 2024 5 పేజీలు


# రైతుకు నష్టం వాటిల్లకుండా పకడ్బందీ చర్యలు

- ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శన
- ప్రతి రైతుకు పూర్తి మద్దతు ధర
- గత ప్రభుత్వ తప్పులను పునరావృతం కానివ్వం
- జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు

సూర్య నిజామాబాద్ వివరాలు 2లో





# ఇరుకు భవనంలో ఇబ్బంది పడుతున్న విద్యార్థులు

- భోజనం చేయాలంటే అర్ధగంట లైన్‌లో వేచి ఉండాలి..
- పలుమార్లు చెప్పిన పట్టించుకోని రాజకీయ నాయకులు...
- సుమారుగా 330 మంది విద్యార్థులు సరిపోని బాత్రూములు...



సూర్య బీబీపేట్

బీబీపేట్ మండల కేంద్రంలో గల జ్యోతిబా బాలుర పాఠశాల ఇరుకుగా ఉండి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్న విషయం పలువురికి తెలిసినదే గత కొంత కాలంగా హాస్టల్ సౌకర్యాలు కూరచగా ఉన్నాయని సౌకర్యాలు లేకుండా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాదన అటు తల్లిదండ్రులలో ఇటు మండల వ్యాప్తంగా ఉన్న సంగతే... దానికి తోడు ప్రస్తుతం ఉన్నటువంటి హాస్టల్ లోన్ చలికాలం కాబట్టి కిటికీలు సరిగా లేక చలితో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అందులో భాగంగా విద్యార్థులకు (మిగతా 2లో)

# కమనీయ కాంతుల కార్తీకం..

- మహా కార్తీకం నేడు
- కోటి కాంతుల కార్తీక పౌర్ణమి

సూర్య కామారెడ్డి

కమనీయ కాంతుల కార్తీకం..మహా కార్తీకం నేడు. కోటి కాంతుల విరాజితం, మహా మాన్విత కార్తీక పౌర్ణమి నేడు. కార్తీక పూర్ణిమ రోజున దీపాలను దానం చేయడం ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది. ఈ రోజున లక్ష్మీదేవిని సక్రమంగా పూజించడం వల్ల శాశ్వతమైన పుణ్యాలు లభిస్తాయని నమ్ముతారు. ఈ రోజున తులసిని పూజించ డం వల్ల



శుభ ఫలితాలు లభిస్తాయని నమ్ముతారు.కార్తీక పూర్ణిమ రోజున లక్ష్మీదేవిని ప్రసన్నం చేసుకోవడానికి చంద్రు డికి అర్ఘ్యం సమర్పించాలి. సంపద లకు దేవత అయిన లక్ష్మీ దేవి అను గ్రహం పొందడానికి, రావి చెట్టు ను పూజించాలి. కార్తీక పూర్ణిమ నాడు ప్రధాన ద్వారం వద్ద దీపం వెలిగించాలి. ఈ రోజున పవిత్ర నదిలో స్నానం చేయడం, దీప దానం చేయడం వల్ల ఆర్థిక శ్రేయస్సు లభిస్తుందని నమ్ము తారు.


## విలేకరులు కావలెను

జిల్లా వ్యాప్తంగా ఈ క్రింది ఏరియా వారీగా విలేఖరులు కావలెను

**నిజామాబాద్ జిల్లా**

◆డిచ్ పల్లి ◆సిరికొండ ◆ధర్పల్లి ◆నిజామాబాద్ ( సౌత్ ) ◆నిజామాబాద్ ( నార్త్ ) ◆నిజామాబాద్ రూరల్ ఆర్.సి. ◆నిజామాబాద్ అర్బన్ ఆర్.సి. ◆ఇందల్వాయి ◆బాల్కొండ మండలం ◆నందిపేట్ ◆వేల్పూర్ ◆బాల్కొండ ఆర్.సి. ◆జక్రాన్‌పల్లి ◆ఎర్గట్ల ◆ముప్కాల్ ◆డొంకేశ్వర్ ◆ఆలూర్ ◆వర్ని ◆రుద్రూర్ ◆చందూర్ ◆మోస్రా ◆సేలూర ◆పోతంగల్

**కామారెడ్డి జిల్లా**

◆బిచ్కుంద ◆జుక్కల్ మండలం◆మద్నూర్ ◆నిజాంసాగర్ ◆పిట్లం ◆నసరుల్లాబాద్ ◆పెద్ద కొడపగల్ ◆డోంగ్లీ ◆మహమ్మద్‌నగర్ ◆కామారెడ్డి మండలం ◆దోమకొండ ◆రామారెడ్డి ◆తాడ్వాయి◆పాల్వంచ ◆ఎల్లారెడ్డి రూరల్

అర్హతలు: 1. జర్నలిజంపై ఆసక్తి, 2. సమకాలిన పరిస్థితులపై అవగాహన, 3. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

సూర్య
www.suryaa.com

ఆసక్తి గలవారు సంప్రదించగలరు

సెల్: 72070 10600, 98491 10524

# రైతుకు నష్టం వాటిల్లకుండా పకడ్బందీ చర్యలు

**సూర్య, నిజామాబాద్ :**



రైతు పంట అమ్మకాల్లో నష్టపోకుండా రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపడుతోందని జిల్లా ఇన్చార్జ్ మంత్రి, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. నిజామాబాద్ జిల్లాలో గురువారం మంత్రి జూపల్లి పర్యటన జరిపారు. డిచ్పల్లి మండలం మెంట్రాజ్ పల్లి, ఆర్మూర్ మండలం పెర్కిట్, ఎడపల్లి మండలం ఠాణాకలాన్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, రైతుల నుంచి ధాన్యం సేకరణ తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల సదుపాయాలు తనిఖీ చేశారు. మాయిశ్చర్ మీటర్ ద్వారా ధాన్యం తేమ శాతాన్ని మంత్రి స్వయంగా కొలిచారు. కేంద్రాలకు ధాన్యం తెచ్చిన రైతులను పలకరించి ఇబ్బందులపై ఆరా తీశారు. రైతుల నుండి సేకరించిన ధాన్యం వివరాలతో కూడిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే వారికి మద్దతు ధర, బోనస్, ధాన్యం రకం, ధాన్యం సేకరణ బిల్లు ఎంత మొత్తం చెల్లించబడుతుంది తదితర అన్ని వివరాలు పొందుపరుస్తూ రైతుకు సంబంధిత అధికారి సంతకంతో కూడిన రసీదు అందించాలని ఆదేశించారు. ధాన్యం నిల్వలు రైస్ మిల్లుకు రవాణ చేయడానికి ముందే విధిగా రైతుకు రశీదు ఇవ్వాలన్నారు. దీనివల్ల రైతులు రైస్ మిల్లుల వద్ద కోతల పేరిట నష్టపోకుండా నిలువరించవచ్చని సూచించారు. ఎక్కడ కూడా తరుగు, కడ్తా పేరుతో కోతలు విధించకుండా పకడ్బందీగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్ల పర్యవేక్షణ కోసం ప్రతి కేంద్రానికి ఒక అధికారి చొప్పున నియమించాలని, అవసరమైతే ఇతర శాఖల అధికారులకు ధాన్యం సేకరణపై శిక్షణ ఇచ్చి వారి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతు నష్టపోవడానికి వీలు లేదని, దళారీల ప్రమేయం లేకుండా చూడాలని అన్నారు. రైతుకు నష్టం చేకూర్చే చర్యలను ఎంతమాత్రం ఉపేక్షించబోమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, లోపాలు పునరావృతం కాకుండా నిరంతరం ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ జరుపుతున్నామని అన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ. 2320 తో పాటు సన్నాలకు ప్రభుత్వం రూ.500 బోనస్ చెల్లిస్తుందని, రైతులు ఎలాంటి అనుమానాలకు గురి కావాల్సిన అవసరం లేదని మంత్రి జూపల్లి భరోసా కల్పించారు. పూర్తి పారదర్శకంగా స్పష్టతను పాటిస్తూ రైతుల నుంచి ఏ చిన్న ఫిర్యాదుకు సైతం ఆస్కారం లేకుండా కొనుగోలు కేంద్రాలను సజావుగా నిర్వహించాలని హితవు పలికారు.75 సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు 60వేల కోట్ల అప్పులు మాత్రమే చేయగా గత ప్రభుత్వం పదేళ్ల పాలనలోనే 8లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసిందని, మంత్రి జూపల్లి ఆక్షేపించారు. అప్పులపై వడ్డీ ప్రభుత్వం ప్రతీ నెలా రూ. 6వేల కోట్లు చెల్లిస్తోందని తెలిపారు. ఇలా తీవ్రమైన ఆర్థిక భారం ఉన్నప్పటికీ, ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, రూ.500 లకు వంట గ్యాస్, రైతులకు పంట రుణాల మాఫీ తదితర వాటన్నింటిని అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. అక్రమాలకు అడ్డుకట్ట వేస్తూ అర్హులైన రైతులకు రైతు భరోసా కింద తప్పనిసరిగా లబ్ది చేకూరుస్తామని స్పష్టం చేశారు. సుమారు 20వేల కోట్లను వెచ్చిస్తూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకం కింద ప్రతి నియోజకవర్గానికి 3మొదటి విడతగా 3500 గృహాలను ప్రభుత్వం మంజూరు చేయనుందని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చాలనే కుట్రతో ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నాయని దుయ్యబట్టారు.

**ఇంటింటి సర్వే పరిశీలించిన మంత్రి :**

అన్ని వర్గాల ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతుల విశ్లేషణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియను మంత్రి జూపల్లి కృష్ణారావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిచ్పల్లి మండలం మెంట్రాజ్ పల్లిలో సర్వే చేస్తున్న తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. జనాభా ప్రాతిపదికన అన్ని వర్గాల వారికి సంక్షేమాభివృద్ధి పథకాల ద్వారా లబ్ది చేకూర్చేందుకే ప్రభుత్వం సమగ్ర సర్వే జరిపిస్తోందని అన్నారు. అనంతరం స్థానిక రైతు వేదికలో మంత్రి రైతులతో భేటీ అయ్యారు. మంత్రి వెంట ఎమ్మెల్యేలు పి.సుదర్శన్ రెడ్డి, డాక్టర్ భూపతి రెడ్డి, పి.రాకేష్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఐడీసీఎంఎస్ ఛైర్మన్ తారాచంద్ నాయక్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, నిజామాబాద్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముప్ప గంగారెడ్డి, తదితరులు ఉన్నారు.

# బాల సదన్ పాఠశాలలో బాలల దినోత్సవంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ సింధు శర్మ ఐపిఎస్

**సూర్య కామారెడ్డి**



గురువారం రోజున జిల్లా ఎస్పీ భారత మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ సింధు శర్మ బాలసదన్ పిల్లలతో కామారెడ్డి జిల్లా గర్ల్స్ హైస్కూల్లో బాలల దినోత్సవం జరుపుకున్నారు. ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ సింధు శర్మ ఐపీఎస్ హాజరయ్యారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాలసదన్ పిల్లలచే స్వయంగా ఎస్పీ కేక్ కట్ చేయించడం జరిగింది. బాలల దినోత్సవం సందర్భంగా నృత్యం, విజ్ఞానం, సృజనాత్మక రచన, ఆటలు, పాటలు లాంటి విభాగాల్లో ప్రతిభ కనబరచిన చిన్నారులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ఉన్నత లక్ష్యం సాధించడానికి ఏకాగ్రత అవసరమనీ, ఇష్టపడి చదివితే సమగ్ర అభివృద్ధికి సూచికగా నిలుస్తాయని అన్నారు. ప్రతి విద్యార్థి ఉత్తమ విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అకాంక్షించారు. అనంతరం జిల్లా గర్ల్స్ హైస్కూల్లో జరుగుతున్న టీచర్స్ డే ప్రోగ్రాం లో పాల్గొని జిల్లా ఎస్పీ స్వయంగా షీ టీం, 100 డైల్, సైబర్ క్రైమ్ గురించి అడిగి తెలుసుకొని వాటి ప్రాధాన్యత గురించి వివరించడం జరిగిందిఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విక్టర్, జడ్పీ సి.ఈ. ఒ.చందర్ నాయక్, జిల్లా సంక్షేమ అధికారి చందర్ నాయ క్, కామారెడ్డి ఎస్. హెచ్. ఓ. చంద్రశేఖర్ రెడ్డి, బాల సదన్ టీచర్లు, చిన్నారులు పాల్గొన్నారు.

# గ్రూప్ -3 పరీక్షలను సజావుగా సమన్వయంతో నిర్వహించాలి

**- అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి** **సూర్య కామారెడ్డి**




గ్రూప్ -3 పరీక్షలను సమన్వయంతో, సజావుగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ ఆఫీసర్స్, అబ్జర్వర్స్, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్, రూట్ ఆఫీసర్స్ కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎలాంటి సమస్యలకు తావివ్వకుండా సమన్వయంతో ఈ నెల 17,18 తేదీలలో నిర్వహించే గ్రూప్ -3 పరీక్షలను సజావుగా నిర్వహించాలని తెలిపారు. అభ్యర్థుల బయో మెట్రిక్ అటెండెన్స్ తీసుకోవాలని, విమర్శలకు తావివ్వకుండా అభ్యర్థులను పరీక్ష హాలులోకి తనిఖీ చేసి పంపించాలని తెలిపారు. అభ్యర్థుల అటెండెన్స్ ఆరోపణలకు తావివ్వకుండా చూడాలని తెలిపారు. అభ్యర్థుల బయో మెట్రిక్ అటెండెన్స్, ఆన్లైన్ అటెండెన్స్ లో వ్యత్యాసం రాకుండా నిర్వహించాలని తెలిపారు. అభ్యర్థుల వెంట సెల్ ఫోన్, ఎలక్ట్రానిక్ గాడ్జస్ లను పరీక్ష కేంద్రాలకు తీసుకరాకూడదని తెలిపారు. ప్రతీ సెంటర్ ముందు సెంటర్ పేరు, సెంటర్ కోడ్, లు తెలిపే విధంగా ఫ్లెక్సీ లను ఏర్పాటుచేయాలని తెలిపారు. ప్రతీ పరీక్షా కేంద్రంలో త్రాగునీరు, మెడికల్ కిట్ తో పాటు వైద్య సిబ్బంది ఏర్పాటు చేయాలని, పరీక్షల సమయంలో విద్యుత్ అంతరాయం కలుగకుండా ఏర్పాటు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిబంధన ప్రకారం పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థుల బయో మెట్రిక్ అటెండెన్స్ ఉదయం 9 గంటలకు, మధ్యాహ్నం జరిగే పరీక్షకు 2 గంటలకు తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, రీజనల్ కో ఆర్డినేటర్ విజయ్ కుమార్, ట్రైనర్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇరుకు భవనంలో ఇబ్బంది పడుతున్న విద్యార్థులు

(మొదటి పేజి తరువాయి)



జలుబు దగ్గు వంటి అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని, పరిసర ప్రాంతాలు మురికిగా ఉన్నందున దోమలు తీవ్రతరమయ్యాయని విద్యార్థులు అంటున్నారు. అంతేకాకుండా విద్యార్థులకు సరిపడు స్నానపు బకెట్లు,జగ్గులు లేవని కాలకృత్యాలు తీర్చుకోవడానికి సరైన బాత్రూం సౌకర్యాలు లేవని,స్నానపు స్థలం ఇబ్బందికరంగా ఉందని, నీటిని శుద్ధికరించి యంత్రం వద్ద చెత్త బుట్టను పెట్టి ఉంచుతున్నారని దాని దుర్వాసన వల్ల త్రాగునీరు కూడా సరిగా తాగలేకపోతున్నామని విద్యార్థులు అంటున్నారు. హాస్టల్ భవనంలోకి చలి తీవ్రత ఎక్కువగా రావడం వల్ల సరియైన నిద్రలేక రోగాల బారిన పడుతున్నామని విద్యార్థులు తెలుపుతున్నారు. ఇదే క్రమంలో ఆర్సిఓ సత్య నాథ్ రెడ్డిని చరవని ద్వారా సంప్రదించి వివరాలు తెలుసుకోగా నిర్మాణ స్థలంలో 11 కేవీ ద్వారా విద్యుత్ సరఫరా నందించే కరెంటు వైర్లు ఉన్నాయని వాటిని తొలగించడానికి సంబంధిత శాఖ అధికారులు ప్రణాళిక పత్రాలు సిద్ధం చేస్తున్నారని తద్వారా నిర్మాణం ఆలస్యం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి సౌకర్యాలు లేని భవనాన్ని స్థానిక నాయకులు జిల్లా అధికారులు విద్యార్థులను ఇలా అసౌకర్యాలలోకి నెట్టారని ప్రిన్సిపల్ లక్ష్మణ్ తెలియజేశారు. ఇలా ఉండగ హాస్టల్ సిబ్బంది తమకు నచ్చినట్లు వ్యవహరిస్తున్నారని హాస్టల్ నిబంధనలని నీట వదిలి తమకు నచ్చిన విధంగా హాస్టల్ నిర్వహణ సాగిస్తున్నారన్న వాదన అట తల్లిదండ్రులను ఇటు విశ్లేషకులలోనూ ఎప్పటినుంచో మారుమోగుతుంది. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని హాస్టల్ నిర్మాణం త్వరితంగా కొనసాగింపజేసి విద్యార్థుల కష్టాలను గుర్తించి ఎలా తమ వంతు కృషి చేస్తారా అసలు విద్యార్థుల కల నెరవేరైనా అనే సందిగ్ధంలో విద్యార్థులు కన్నీరు మునిరవుతున్నారు.అటు తల్లిదండ్రులకు పూర్తి వివరాలు చెప్పలేక... ఇటు ఉపాధ్యాయులతో నోరు విడిచి తమకు జరుగుతున్నటువంటి ఇబ్బందులను తెలియజేయక సతమతంలో చదువును కొనసాగింప చేస్తున్నారు ఇకనైనా గ్రామస్తులు సంబంధిత ప్రజాప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు విద్యార్థులకు జరుగుతున్నటువంటి ఇబ్బందులను తీర్చడానికి వస్తారా అనే ప్రశ్న తలెత్తుతుంది.

# నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం

**- జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు**

**సూర్య, ఎడపల్లి**




నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం తానాకాలన్ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం మంత్రి జూపల్లి కృష్ణరావు పరిశీలించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు సక్రమంగా పని చేస్తున్నాయ లేదా అనే కోణం పరిలిస్తునమాన్నారు.ఆలాగే రైతు మిల్లుల దగ్గరికి వెళ్లకుండా చూసే బాధ్యత అధికారులాదేనని సూచించారు..ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణానికి 5 లక్షల చొప్పున త్వరలో మంజూరు చేస్తున్నామన్నారు. అనంతరం బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి చెయ్యాలి, అప్పుడే రైతుకు దిగుబడి పెరుగుతుందన్నారు..ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మాహతో, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఎల్లయ్య రజిత యాదవ్, ఎడపల్లి సొసైటీ చైర్మన్ పోల మల్కా రెడ్డి,బోధన్ ఏ సి పి.శ్రీనివాస్, తహసిల్దార్ కే.ధన్వాల్, ఎంపీడీవో శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ ఎడపల్లి మండల అధ్యక్షులు పులి శ్రీనివాసరావు, కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు బిల్లా రామ్మోహన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులలో ఆదర్శం జిల్లాగా నిజామాబాద్

## - లెవీ సేకరణ, ధాన్యం కొనుగోళ్లపై మంత్రి జూపల్లి

**సూర్య, నిజామాబాద్ :**

ప్రణాళికాబద్ధంగా ధాన్యం కొనుగోళ్లు జరపాలని, రాష్ట్రంలోనే నిజామాబాద్ జిల్లాను ఆదర్శంగా నిలపాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. రైతులు రైస్ మిల్లుల వద్ద నష్టపోకుండా కొనుగోలు కేంద్రాల వద్దనే వారికి సమగ్ర వివరాలతో కూడిన రసీదులు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడ కూడా పొరపాట్లకు ఆస్కారం కల్పించకూడదని, తప్పిదాలు చోటుచేసుకుంటే సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. గురువారం జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి, రాకేష్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి ధాన్యం కొనుగోళ్ల తీరుతెన్నులపై సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాటాడుతూ లెవీ సేకరణ, ధాన్యం కొనుగోళ్లు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. రైతులు రైస్ మిల్లుల వద్ద నష్టపోకుండా కొనుగోలు కేంద్రాల వద్దనే సమగ్ర వివరాలతో కూడిన రసీదులు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడ కూడా పొరపాట్లకు ఆస్కారం కల్పించకూడదని, చోటుచేసుకుంటే సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. డిఫాల్టర్లుగా లేని రైస్ మిల్లులకు ధాన్యం కేటాయించాలని సూచించారు. ధాన్యం మిల్లింగ్ అయిన వెంటనే బియ్యాన్ని సివిల్ సప్లయి గోడౌన్లకు తరలించాలన్నారు. వచ్చే జనవరి మాసం నుండి రేషన్ షాపుల ద్వారా ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయాల్సి ఉన్నందున ఒక్క బియ్యం గింజ కూడా చెడిపోకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ధాన్యం కేటాయింపులకు అనుగుణంగా మిల్లింగ్ జరిపి బియ్యం నిల్వలను తిరిగి అందించడంలో విఫలమైన రైస్ మిల్లర్లపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని మంత్రి జూపల్లి ఆదేశించారు. లెవీ లక్ష్యానికి విఘాతం కల్పించిన మిల్లర్లపై అవసరమైతే రెవెన్యూ రికవరీ యాక్టును ప్రయోగించాలని అన్నారు. మరో పది రోజులలోపు తాను ఇదే అంశంపై ప్రత్యేకంగా సమీక్ష జరుపుతానని, ఆ లోపు డిఫాల్ట్ మిల్లర్లపై ఎలాంటి చర్యలు తీసుకున్నారనే పూర్తి వివరాలతో తనకు నివేదికను సమర్పించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార సంఘాల లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మద్నూర్‌లో శాస్త్ర చికిత్సలు

**సూర్య జుక్కల్**



మద్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం రోజున డాక్టర్ ఆనంద్ జాదవ్ ఆధ్వర్యంలో కుటుంబ నియంత్రణ శాస్త్ర చికిత్సలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం రోజున ఆసుపత్రిలో ఉదయం నుండి 250 ఓపిడీలు దాదాపు 15 మంది వరకు రోగులు అడ్మిన్ ఉన్నట్లుగా ఆయన తెలిపారు ఈ సందర్భంగా రోగులకు మీనో ప్రకారం భోజనాలు సైతం ఇస్తున్నట్లుగా ఆయన స్పష్టం చేశారు కుటుంబ నియంత్రణ రోగులకు స్వయంగానే మత్తుసూదులు ఇవ్వడంతో పాటు శాస్త్ర చికిత్సలు చేస్తున్నామని ఆయన అన్నారుబీ రానున్న రోజుల్లో మత్తు సూది కొరకు గత రోజుల క్రితం జిల్లా కలెక్టర్ నూతన వైద్యునికి ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు రోగులు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలు పొంది దీనికి సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు ఆయనతోపాటు సిబ్బంది ఉన్నారు

## దేశానికి నెహ్రూ చేసిన సేవలు మరువలేనివి

**సూర్య- బిక్కనూర్**



దేశానికి మాజీ ప్రధాని స్వర్గీయ జవ హర్ లాల్ నెహ్రూ చేసిన సేవలు మరు వలేనివని, గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్ చెప్పారు. గురువారం జవ హర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని, నేటి యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిద్ధి రాములు, నాయకులు సాజిద్, కర్నాల శ్రీనివాస్, పప్పుల శ్రీనివాస్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## సమగ్ర సర్వేను పరిశీలించిన తహసిల్దార్

**సూర్య రెంజల్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి ఇంటింటా కుటుంబ సమగ్ర సర్వే తీరును తహసిల్దార్ శ్రవణ్ కుమార్ పరిశీలించారు. గురువారం రెంజల్ మండలంలోని నీలా మరియు సాటపూర్ గ్రామాలలో జరుగుతున్నటువంటి సమగ్ర కుటుంబ సర్వే తీరును ఆయన పరిశీలించారు. గత నాలుగైదు రోజుల నుండి మండలంలోని ఆయా గ్రామాలలో జరుగుతున్న సర్వేలలో ఎటువంటి తప్పులు లేకుండా ప్రతి ఒక్క కాలంలో పూర్తి వివరాలను నమోదు చేయాలన్నారు. సర్వే పూర్తి చేసిన వాటిని ప్రతిరోజు అధికారులకు అందించడం జరుగుతుందన్నారు. వాటిని ఆన్లైన్ నమోదు ప్రక్రియను కూడా చేపట్టడం జరుగుతుందన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు సాయిలు, మహబూబ్ అలీ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పెర్కిట్‌లో ప్రోటోకాల్ వివాదం...

### - కాంగ్రెస్ బిజెపి కార్యకర్తల మధ్య వాగ్వాదం...
### - ఫ్లెక్సీలో ఎంపీ ఎమ్మెల్యే ఫోటో లేవని ఆగ్రహం.

**సూర్య ఆర్మూర్ ప్రతినిధి**



ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించడానికి రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు రాక సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, ఎంపీ ధర్మపురి అరవింద్ ఫోటోలు లేకపోవడంతో కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. కోపోగ్రస్తులైన బిజెపి కార్యకర్తలు కాంగ్రెస్ నాయకులు పెట్టిన ఫ్లెక్సీ ని చింపి వేయడంతో తీవ్రత పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్, బిజెపి నాయకులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ దాడికి ప్రయత్నం చేశారు. బిజెపి ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఉన్నప్పటికీ ఎమ్మెల్యేగా గెలువని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ వినయ్ రెడ్డి చలాయించడం ఏంటని ప్రశ్నించారు. దీంతో ఒకరిపై ఒకరు గట్టిగా కేకలు వేసుకుంటూ ఊగిపోయారు. అనంతరం విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి సైతం అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



ప్రోటోకాల్ విషయంలో అధికారులు ఆచి తూచి వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ ఏసిపి ఆధ్వర్యంలో పట్టణ సీఐ, ఎస్ఐ లు పోలీసులు ఇరు వర్గాలను సముదాయించి గొడవను సర్దు మనిగించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత..

**సూర్య ఆర్మూర్**



స్నేహానికి అర్థం చెప్పిన పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం హర్షనీయం. ఆర్మూర్ పట్టణానికి చెందిన బోన్ల దిలీప్ అనారోగ్య కారణంగా మృతి చెందాడు. పట్టణంలోని విజయ్ హైస్కూల్లో 2005-06 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు విషయం తెలుసుకొని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడానికి ముందుకు వచ్చారు. గురువారం మృతి చెందిన స్నేహితుని భార్య జయశ్రీ కి లక్ష 50 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. అంతేకాకుండా ఇద్దరు పిల్లల చదువుల విషయంలో ఎలాంటి సహాయం చేయడానికి ముందు ఉంటామని స్పష్టం చేశారు. అన్ని విధాలుగా ఆ కుటుంబానికి అండగా ఉంటామని చెప్పడం హర్షించదగ్గ విషయం. ఈ సందర్భంగా తలారి రవి, నితీష్ వైద్య, అన్వేష్, సునీల్, హరీష్ తదితరులు ఉన్నారు.

## తెలుగు విద్య బోధన కొరకు దరఖాస్తులు చేసుకోవాలి

**సూర్య రెంజల్**

మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో తెలుగు విద్య బోధన కొరకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఫిరోజ్ హైదర్ అన్నారు. గురువారం ఆయన పత్రిక ప్రకటనలు తెలుపుతూ... ఆదర్శ పాఠశాలలో తెలుగు(పిజిటి) ఉపాధ్యాయులు ఆరోగ్యం బాగా లేకపోవడంతో కళాశాలకు రాకపోవడంతో, ఆస్థానంలో 23 ఏప్రిల్ 2025 విద్యా సంవత్సరం వరకు విద్య బోధన చేసేందుకు ఉపాధ్యాయులు కావలెను. మూడు సంవత్సరాల అనుభవం మరియు వారికి సంబంధించిన ధ్రువ పత్రాలను ఈనెల 18వ తేదీన సోమవారం రోజున పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## శ్రీ శారద శిశుమందిర్‌లో స్వయం పాలన దినోత్సవం

**సూర్య రాజంపేట**




రాజంపేట మండల కేంద్రంలో గల శ్రీ శారద శిశు మందిర్ లో నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా స్వయం పాలన దినోత్సవం జరిగింది. ఇందులో బాగంగా పిల్లలు ఎం.ఈ.ఒగా. నాగకేశవ్.ప్రధానోపాద్యాయులుగా ఎండీ . అప్నాన్ ఉపాధ్యాయులుగా సురేఖ, ఓమేశ్వర్ గౌడ్. చరణ్ గౌడ్. సాత్విక్. మిసబా. లేహన, రసజ్ఞ, రవీణ, రిషిత, శ్రీఖర్ . రోహిత్.మణికంఠ. ఆనయ్ మీర్ ఇలియాజ్ పి .ఈ .టీగా రణధీర్ గౌడ్, రాజ్ కుమార్ లు అటెండర్ లుగా వారి విధినిర్వహణ చాలా సక్రమంగా నిర్వర్తించారు .వీరిని అభినందిస్తూ పాఠశాల ప్రధానోపాద్యాయు. పండరినాథ్ .ఉపాద్యాయులు, ప్రభాకర్, సుశ్మిత, స్వప్న, నవ్య, రేణుక, స్నేహిత, మానస లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జల్దిపల్లిలో ఉచిత పశువైద్య శిబిరం

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని జల్దిపల్లి గ్రామంలో గురువారం పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని లింగంపేట్ మండల పశువైద్యాధికారి డాక్టర్ హనా జోనస్ తెలిపారు.గ్రామంలో ఏర్పాటు చేసిన పశువైద్య క్యాంప్ లో 34 గేదెలకు చూడి పరీక్షలు,రెండు పశువులకు కృత్రిమ గర్భాధారణ, 41 దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగిందన్నారు. 38 పశువులకు సాధారణ చికిత్సలు చేసామన్నారు.లింగ నిర్ధారణ వీర్యం గురించి డాక్టర్ రవికుమార్ రైతులకు అవగాహన కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రవి,గోపాలమిత్రాలు ఎజాజ్, రమేష్,మల్లేష్,వెంకట్, పరంధాములు,జల్దిపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పట్టణానికి చెందిన వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన నీల ఇస్తారి (60) అనే వ్యక్తి సైకిల్ పై గాంధీ చౌక్ వైపు వెళ్తుండగా ఇసుక లోడుతో వెళుతున్న ట్రాక్టర్ ఢీకొనడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్ఐ సాయికుమార్ ఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పంచనామా నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి, ట్రాక్టర్ డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

## భోజన ఏజెన్సీ కార్మికురాలని విధుల్లోకి తీసుకోవాలి

**సూర్య రెంజల్ :**



ఆర్మూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మధ్యాహ్నం భోజనం ఏజెన్సీ కార్మికురాలని విధుల్లోకి తీసుకోవాలంటూ వినతి పత్రాన్ని అందజేశారు. గురువారం రెంజల్ మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులుకు సిఐటియు జిల్లా నాయకులు శంకర్ గౌడ్, చామంతి లక్ష్మిలు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్మూర్ లోని బాలికల పాఠశాలలోని భోజన ఏజెన్సీ కార్మికురాలని అన్నంలో పురుగులు వచ్చాయని అక్రమంగా తొలగించారని, ఆమెపై ప్రధానోపాధ్యాయురాలు వనజా రెడ్డి వేధింపులు చేపట్టారని, కార్మికురాలికి ఎటువంటి నోటీసులు గానీ, సంజయ్ను గాని తీసుకోకుండానే అక్రమంగా తొలగించాలని అన్నారు. ఆమెని వెంటనే విధుల్లోకి తీసుకోకుంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో రెంజల్ మండల మధ్యాహ్నం భోజన ఏజెన్సీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## రాజంపేటలో ఘనంగా సహకార వారోత్సవాలు

**సూర్య రాజంపేట**




రాజంపేట గ్రామంలో సహకార వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామంలో గల సొసైటీ వద్ద అధ్యక్షుడు అశోక్ సహకార జెండాను ఆవిష్కరించారు. సొసైటీ ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందిస్తున్నామన్నారు. వ్యవసాయ భూమి ఉన్న ప్రతి రైతు సహకార సంఘంలో సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డైరెక్టర్స్ బాలయ్య. సుధాకర్ రెడ్డి. సాయిబాబా. మాజీ డైరెక్టర్ చింతల శ్రీనివాస్ పాలుగొన్నరు...

# సీతానగరిపై శ్రీ లక్ష్మీ నరసింహస్వామి డోల సేవ

**సూర్య, భీమ్‌గల్**

జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన లింబాద్రి గుట్టపై కొనసాగుతున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఎనిమిదవ రోజు సీతానగరిపై ఆలయ పండితులు డోల సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మధుర ఘట్టాన్ని తిలకించిన భక్తజనం ఆనంద పరవశంతో మునిగి తేలారు. స్వామివారి ఆలయానికి పశ్చిమ వైపున ఉన్న జోడు లింగమునకు వెళ్లే దారిలో ఉన్న సీతానగరంలో గల నాలుగు స్తంభాల రాతి మండపంలో డోల సేవ కన్నుల పండువగా నిర్వహించారు. శ్రీ లక్ష్మీ నరసింహ ఉత్సవమూర్తులను పల్లకిలో వేద మంత్రోచ్చారణల నడుమ భాజా భజంత్రీలు మేళతాళాలతో సీతానగరంలోని మండపానికి తీసుకువచ్చి డోల సేవను కన్నుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తి పాటలు పాడుతూ పారవశంలో మునిగిపోయారు. తిరుగు ప్రయాణంలో జోడు లింగంలకు



ఎదురుగా నిలిపి శ్రీ లక్ష్మీనరసింహుని నుంచి జోడు లింగముల దర్శనం చేసుకున్నారు. హరిహరులను ఒకే చోట దర్శించుకోవడం వల్ల పాప పరిహారం పొందుతారని భక్తుల నమ్మకం.

## నేడు రథోత్సవం.....

ఉత్సవ దినములలో వర్ణనాతీతమైన రథోత్సవం నేడు నిర్వహించడం జరుగుతుంది. జిల్లాలో శ్రీ లక్ష్మీ నరసింహుని ఆలయం అత్యంత ప్రసిద్ధి చెందినది. ప్రతి యేటా కార్తీక మాసంలో శ్రీ వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. ఉత్సవాల్లో నిర్వహించే జాతర కు జిల్లా నుండే కాకుండా రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు తరలి వస్తారు. నేడు జరిగే రథోత్సవానికి సుమారు లక్ష మంది హాజరు అయ్యే అవకాశం ఉంది. ఆలయ అర్చకులు జాతర కొరకు అన్ని ఏర్పాట్లు చేశారు.

## గురుకుల పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని సిద్ధిరామేశ్వర్ నగర్ గ్రామ శివారులో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల,పాఠశాలలో గురు వారం విద్యార్థులకు ఇన్చార్జి మండల వైద్యాధికారి దివ్య వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అవసరం ఉన్నవారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, చేతులు శుభ్రంగా కడుక్కొని భోజనం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రఘు, వైద్య సిబ్బంది సతీష్, ఏఎన్ఎం యాదమ్మ, ఆశా కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

## సమగ్ర కుటుంబ సర్వేపై అపోహలు వద్దు

**- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నారగౌడ**

**సూర్య, లింగంపేట్**



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేపై వస్తున్న అపోహలు నమ్మ వద్దని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ అన్నారు.ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆదేశానుసారం గురువారం మండల కేంద్రంలో సర్వే చేస్తున్న అధికారుల వద్దకు వెళ్లి ఏ విధంగా సర్వే నమోదు చేస్తున్నారో ఎన్యుమరేటర్స్ ను అడిగి తెలుసుకున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సర్వేను పక్కాగా నిర్వహించాలని వారికి సూచించారు.గ్రామ ప్రజలు సర్వే అధికారులకు సహకరించాలన్నారు.సమగ్ర కుటుంబ సర్వేను ప్రజల సంక్షేమం కోసమే నిర్వస్తునట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్,మండల యూత్ అధ్యక్షుడు సప్పాల రాజు,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్, కాంగ్రెస్ నాయకులుఇబ్రహీం,భాస్కర్ గౌడ్,కిరణ్,కమ్మరి రాజు, పాల్గొన్నారు.

## డీఈఓ గారు ఎంఈఓలను పట్టించుకోండి..పర్యవేక్షించండి

**- ఎంఈఓ పర్యవేక్షణ లోపం విద్యార్థులకు శాపం**

**- ప్రతిరోజూ పప్పు చారు. అప్పుడప్పుడు మాత్రమే కూరగాయలు.**

**- తెలంగాణ స్టూడెంట్ పరిషత్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మావూరం శ్రీకాంత్ ఫైర్**

**సూర్య, జుక్కల్**



కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండల పరిధిలో గల పెద్ద ఎక్లరా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తెలంగాణ స్టూడెంట్ పరిషత్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మావూరం శ్రీకాంత్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భ ంగా ఉన్నత పాఠశాలలో అరకొరగా వసతులు, నాణ్యమైన భోజనం కరువై పోయిందని విద్యార్థుల మొర పెట్టుకుంటున్నారని, సరైనటువంటి టాయిలెట్స్ లేవని, పడిపోయిన రేకుల షెడ్ లోని వంట వండుతున్నారని అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా వచ్చినటువంటి రూపాయలను సరైనటువంటి పూర్తి పనులకు వినియోగించలేదని విద్యార్థి సంఘం నాయకుల దృష్టికి రావడంతో గురువారం రోజున తెలంగాణ స్టూడెంట్ పరిషత్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మావరం శ్రీకాంత్ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించాలని వెళ్తే ఆ పాఠశాలలో ఉన్నటువంటి ఎం నాగయ్య అనే ఉపాధ్యాయులు ఎంఈఓ పర్మిషన్ లేనిదే ఏ విద్యార్థి సంఘం నాయకులకు



మేం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసే అవకాశం ఇవ్వమని చెప్పారని ఓ పత్రిక ప్రకటనలో మావురం శ్రీకాంత్ విద్యార్థి సంఘం నాయకులు తీవ్ర ఆవేదనను మండల విద్యాశాఖ అధికారిపై వ్యక్తం చేశారు.

## మండలంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**సూర్య రెంజల్**



భారతదేశ మాజీ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ఆయా పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం రెంజల్ మండలంలోని ఉష శ్రీ ప్రైవేటు పాఠశాలలో చిల్డ్రన్ డే వేడుకల సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి కరస్పాండెంట్ రాజేశ్వర్ గౌడ్ పూలమాలు వేసి నివాళులు అర్పించారు. చిల్డ్రన్ డే సందర్భంగా చిన్నారులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. క్రీడ పోటీలను కూడా నిర్వహించగా గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలను అందించాలని ఉద్దేశంతో ప్రతి సంవత్సరం చిల్డ్రన్ డే సందర్భంగా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉష శ్రీ నిర్వాకులు నసీర్, శ్రీకాంత్, యూనూస్, పాఠశాల ఉపాధ్యాయురాలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ నాయకులను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా**

**సూర్య ఎల్లారెడ్డి**





మాజీ ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ జయంతిని పురస్కరించుకొని గురు వారం బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఎల్లారెడ్డి మండలంలోని ఆయా గ్రామాలలో మండలం లోని మల్లయ్యపల్లి, సబ్దల్ పూర్, ప్రాథమిక పాఠశాలలో ఎల్లారెడ్డి కాం గ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయి బాబా ఆధ్వర్యంలో జవహ ర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనం తరం విద్యార్థులకు స్వీట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కురుమ సాయిబాబా మాట్లాడుతూ. భారతదేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చేసిన సేవలను గుర్తు చేశారు. వివిధ జాతీయ నాయకుల జీవితా లను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు సంతోష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నాగం శ్రీనివాస్, కంచం సిద్దు ,ప్రకాష్ ,మైపాల్ ,సాయిబాబా గౌడ్, నాగరాజ్ ,సత్యనారాయణ, సుధాకర్, మాజీ సర్పంచ్ ఎల్లయ్య, ఉపాధ్యాయుల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## బంజారామేల పోస్టర్‌లను ఆవిష్కరించిన బంజారా జిల్లా అధ్యక్షులు

**సూర్య మాచారెడ్డి**

మండలంలోని సోమరం తండాలో గురువారం లంబడి పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గణేష్ నాయక్ ఆధ్వర్యంలో బంజారామేల పోస్టర్లను ఆవిష్కరించారు ,ఈనెల 24వ 25వ తేదీల్లో సంగారెడ్డి జిల్లాలో జరిగే మేలకు నాయకులు కార్బరీలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## శ్రీ చైతన్యలో ఘనంగా బాలల దినోత్సవం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని శ్రీ చైతన్య విద్యా నికేతన్ హైస్కూల్లో గురువారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారి విద్యార్థులు వేసిన వేషధారణ ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ బూర్ల రేణు కుమార్ మాట్లాడుతూ దేశ మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అశోక్ యాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులే ఆలస్యానికి కారణం

**- మంత్రి జూపల్లి కృష్ణారావు.**

**సూర్య ఆర్మూర్**



రైతు భరోసా రుణమాఫీ విషయంలో ఆలస్యం అవుతున్నది వాస్తవమేనని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులే ఆలస్యానికి కారణమవుతున్నాయని ఆరోపించారు. ఆర్మూర్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను గురువారం మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో దళారులు, రైస్ మిల్లర్లు కుమ్మక్కై రైతులను మోసం చేశారని ఆరోపించారు. గత ప్రభుత్వం అత్త సొమ్ము అల్లుడు దానం చేసిన విధంగా రింగు రోడ్డు ను ఏడు వేల కోట్లకు అమ్ముకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి ఆస్తులు అమ్మ కుండానే 18 వేల కోట్ల రుణమాఫీ చేసిందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 70 ఏళ్ల పాలనలో చేయని అప్పులు బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల్లో 8 లక్షల కోట్ల అప్పులు చేసిందని విమర్శించారు.అయినప్పటికీ రాజకీయ చరిత్రలో ఏ ప్రభుత్వం కొనుగోలు చేయని విధంగా రేవంత్ సర్కార్ సన్న వడ్లను కొనుగోలు చేస్తుందని అన్నారు. మెప్మా మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన అనంతరం 17% తేమను పరిశీలించి తూకం చేసి రసీదులు ఇచ్చిన తర్వాతనే మిల్లర్లకు పంపించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే సమస్యల పరిష్కారం చూపాలని కోరారు. మంత్రి వెంట నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య శ్రీనివాస్, వైస్ చైర్మన్ షేక్ మున్ను, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, మాజీ చైర్మన్ కంచెట్టి గంగాధర్, మాజీ వైస్ చైర్మన్ మోత్కూరి లింగాగౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## మోడల్ స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవం

**సూర్య, నాగిరెడ్డి పేట్**




నాగిరెడ్డి పేట్ మండల కేంద్రంలోని గోపాల్‌పేట మోడల్ స్కూల్‌లో గురువారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై మల్లా రెడ్డి పాల్గొని పిల్లల భద్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. దసరా సెలవుల సందర్భంగా ఇంటర్న్‌షిప్ పూర్తి చేసిన బ్యూటీ ట్రేడ్, మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ ట్రేడ్‌ల ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వృత్తి విద్యా కోర్సు విద్యార్థులకు ఈ సందర్భంగా సర్టిఫికెట్లు అందజేశారు.బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.వివిధ క్రీడల్లో, సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్, తదిరరులు పాల్గొన్నారు.

# కార్మికులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం సొంత గోదాములను నిర్మించాలి

## - సిపిఐ జిల్లా కార్యదర్శి దశరథ్

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యాలయంలో సివిల్ సప్లై అమాలి సంఘం.AITUC అనుబంధ సంఘం కార్యాలయంలో సమావేశం గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సివిల్ సప్లై హమాలి జిల్లా అధ్యక్షులు పి బాల రాజ్ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భ ంగా బాలరాజ్ ఆయన మాట్లాడుతూ గత గతం లో సివిల్ సప్లై కార్మికులు ఆందోళన వల్ల 26 నుండి 29 రూపాయలకు ఎగుమతి ఎగుమతి రేట్లు పెంచడం జరిగిందని వీటిని జనవరి అమలు చేస్తావని ప్రభుత్వం తెలియజేయడం జరిగింది.అదేవిధంగా ఏరియర్స్ కూడా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తారు. అట్లాగే జిల్లాలో నిరుపేదలకు రేషన్ బియ్యం అందిస్తున్న కార్మికులకు కనీస వసతులు కల్పించాలని మహిళలకు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని సొంత జిల్లాలో 7 గోదాములకు ఇప్పటివరకు సొంత గోధుమ లేక కోట్లాది రూపాయలు ప్రజాధనం వృధా అవుతుందని ఇప్పటికైనా సొంత గోదాములు నిర్మించాలని సొంత గోదాములు ఉంటే కార్మికులకు పని ఉంటుందని వారన్నారు. ప్రభుత్వం వెంటనే సివిల్ సప్లై అవ్వాలి అని ఔట్సోర్సింగ్ కార్మికుల గుర్తించాలని సొంత గోదాం లేక అనేక ఇబ్బందులు



పాల్పడుతున్నామని ఇప్పటికైనా అధికారులు సొంత గోదాం నిర్మించాలని ఏఐటీయూసీ సివిల్ సప్లై అమాలిస్ యూనియన్ గా డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి బాలరాజ్ బాజీ సివిల్ సప్లై జిల్లా కోశాధికారి బాల్రాజ్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎల్ దశరథ్. మైపాల్ సాయిలు నాందేవ్ రాములు శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అనీషా వలలో చిక్కిన లింగంపేట్ ఎస్సై

**సూర్య, లింగంపేట్**




కామారెడ్డి జిల్లా లింగంపేట్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ, కానిస్టేబుల్ రామ స్వామి,అనీషా వలలో చిక్కుకు న్నారు. ఏసిబి డిఎస్పి శేఖర్ గౌడ్ నిందితులను రెడ్ హ్యాండ్ గా పట్టుకున్నట్లు సమాచారం. లింగం పేట్ మండలంలోని ఐలాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి స్నేహితులతో కలిసి విందు చేసుకున్న సమయంలో చిన్నపాటి ఘర్షణ కావడం వలన నిందితులపై పోలీసులు 186/2024 కేసు నమోదు చేశారు.కేసు నమోదు చేసిన పోలీసులు గత సెప్టెంబర్ మాసంలో లింగంపేట్ తాసిల్దార్ ముందు బైండవర్ చేశారు. స్టేషన్ బెయిల్ తీసుకోవాలని పోలీసులు సూచించారని తెలిసింది.ఈ మేరకు స్టేషన్ బెయిల్ కోసం బాధితుడు ఎస్సై అరుణ్ కుమార్ ను సంప్రదించారు.స్టేషన్ బెల్ కోసం 10 వేల రూపాయలు చెల్లించాల్సిందని ఎస్సై బాధితునికి స్పష్టం చేసినట్లు తెలిసింది.పదివేల రూపాయలు చెల్లించలేని బాధితుడు అవినీతి నిరోదిక శాఖను కలవడంతో అవినీతి నిరోధక శాఖ డిఎస్పి శేఖర్ గౌడ్ సూచన మేరకు 10 వేల రూపా యల నోట్లపై ఏసీబీ అధికారులు పౌడరు చల్లి సదురు వ్యక్తికి అందిం చారు.ఈ మేరకు పథకం ప్రకారం పోలీస్ స్టేషన్ లో బాధితునికి డబ్బులు ఇచ్చిన ఏసీబీ అధికారులు రైటర్ రామస్వామికి డబ్బులు ఇస్తుండగా ఏసీబీ అధికారులు మాటు వేసి పట్టుకున్నట్లు సమాచారం.వెంటనే ఎస్సై అరుణ్ ను, రైటర్ రామస్వామిని ఏసిబి అధికారులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది.

# ఆయుధాలతో బెదిరించిన వ్యక్తులపై కేసు నమోదు

## - సబ్ ఇన్స్పెక్టర్ బొజ్జ మహేష్

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలానికి చెందిన రుద్రారం గ్రామానికీ చెందిన గూడ అరవింద్ అనుమానాస్పదంగా ఎల్లారెడ్డి లోని మోడల్ స్కూల్ వద్ద తిరుగుచుండగా అక్కడ ఉన్న మహేష్ కాచర్ల చరణ్, మేదరి చరణ్, అను ముగ్గురు ఇక్కడ ఎందుకు తిరుగుతున్నావని అతన్ని అక్కడి నుండి పంపి వేయగా ఇట్టి విషయం మనసులో పెట్టుకొని గుడ అరవింద్ ఈనెల 13వ తారీఖున మోడల్ స్కూల్ అయిపోయిన తర్వాత మహేష్ 4. గంటల సమయంలో తన ఇంటికి వెళ్తుండగా మోడల్ స్కూల్ పక్కన ఉన్న వెంచర్ లోకి గుడ అరవింద్, మిత్రులైన భాను ప్రసాద్, ఇర్ఫాన్, తాజుద్దీన్, నలుగురు కలిసి మహేష్ పై దాడి చేశారు, వెంట తెచ్చుకున్న మారణాయుధాలు ఐన లైన గొడ్డలి, సైకిల్ చైన్, రింగ్ తో చేయబడిన ఆయుధాలను చూపి మరలా మా జోలికి వస్తే చంపేస్తామని బెదిరించినారని మహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని యస్ ఐ బొజ్జా మహేష్ తెలిపినారు.

# కామారెడ్డి జిల్లా విద్యుత్ ఉద్యోగుల విరాళం

**సూర్య కామారెడ్డి**



టీజీఎస్పీడీసిఎల్ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి, - ఆదేశాల మేరకు ఉద్యోగులు వెల్ఫేర్ ట్రస్ట్ ను ఏర్పాటు చేయడం జరిగింది.అందులో భాగంగా లిప్రతినెల ఉద్యోగులు వారి జీతాల ద్వారా విరాళాలను సేకరించి ఈ ట్రస్ట్ ద్వారా అనాధాశ్రమాలకు, వృద్ధాశ్రమాలకు,స్వచ్ఛంద సంస్థలకు విరాళాలను అందించనున్నారులి ఈ నేపథ్యంలో కామారెడ్డి జిల్లా విద్యుత్ ఉద్యోగులు గురువారం లివిఎస్సీ ఉమెన్స్ వెల్ఫేర్ సోషల్ సర్వీసెస్ సొసైటీలి వారికి 20,000 రూపాయలను విరాళంగా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా సూపరింటెంట్ ఇంజనీర్ శ్రవణ్ కుమార్, ఎస్ఏవో రాజశేఖర్, డీఈ కళ్యాణ చక్రవర్తి, శ్రీ విజయ సారథి ఏడీఈ కిరణ్ చైతన్య, ఏఏవో గురుమూర్తి, ఏఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్, జడ్పిటిసి

**సూర్య ఎల్లారెడి**



ఎల్లారెడ్డి మండలంలోని మీసన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు విఠల్ రెడ్డి సోదరుడు వెంకట్ రెడ్డి వాళ్ల కుమార్తె వివాహ వేడుక ఎల్లారెడ్డి పట్టణ కేద్రంలో గురు వారం ఘనంగా నిర్వహించారు.ఈ వివాహవేడుకలో పాల్గొని నూతన వధూవరులను మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ తాజా మాజీ జెడ్పిటిసి ఉషా గౌడ్ వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమానికి వారితో పాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ గౌడ్, నాగిరెడ్డిపేట్ మండల మాజి జడ్పీటీసీ ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి, అడ్విలింగాల శ్రీనివాస్ రెడ్డి, పెద్దారెడ్డి నరసింహ రెడ్డి, మాణిక్యం గౌడ్ తదితరులున్నారు.

# అంగన్వాడి కేంద్రంలో ఘనంగా బాలల దినోత్సవం

**సూర్య నాగిరెడ్డి పేట్**



మండలంలోని నాగిరెడ్డిపేట్ గ్రామ అంగన్వాడీ కేంద్రంలో గురువారం బా లల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. దేశ తొలి ప్రధానమంత్రి చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ నవనీత మాట్లాడుతూ.. భారత దేశ తొలి ప్రధాన మంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ పుట్టిన రోజును బాలల దినోత్సవం నిర్వహించుకున్నామని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులని ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలని పిల్లలకు సూచించారు. చాచా నెహ్రూకు పిల్లలంటే ఎంతో ఇష్టమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమములో విద్యార్థులు తదితరులున్నారు.

# విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉండాలి

## - బీర్కూరు వైద్యాధికారి..

**సూర్య, బీర్కూర్**



బీర్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశా లలో గురువారం రోజు విద్యార్థులకు మానసికంగా, దృఢంగా ఉండడంపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వైద్యాధికారి డాక్టర్ రమణ మాట్లాడుతూ విద్యార్థులు నిర్దిష్ట లక్ష్యాన్ని ఏర్పరచుకొని మానసికంగా ఉండా లని, పరీక్షల కాలంలో ప్రణాళికాబద్ధంగా చదువుకొని ముందుకు వెళ్లాలని, సోషల్ మీడియాకి, చరవానులకు దూరంగా ఉండి మీరు అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి సలాం కళాశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# పేకాటరాయుళ్ల పట్టుకున్న పోలీసులు

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి జిల్లాలోని రాజంపేట మండలం కొండాపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నరన్న పక్క సమాచారం మేరకు రాజంపేట పోలీస్ సిబ్బంది మెరుపు దాడి చేసి పేకాటరాయులను పట్టుకున్నట్లు రాజంపేట ఎస్సై పుష్పరాజ్ తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు తనిఖీ చేయగా అక్కడ పేకాట ఆడుతున్న వారిని పట్టుకొని వారి వద్ద నుంచి డబ్బులు, మొబైల్ ఫోను , పేక ముక్కలు స్వాధీనపరచుకొని వారిపై కేసు నమోదు చేయబడినది . వీరే కాకుండా మరికొందరు పేకాట రాయలను పట్టుకొని వారిపై కూడా కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు. పట్టుకున్న పోలీస్ సిబ్బంది రమేష్, బాలు ,భాస్కర్, రవీందర్ కానిస్టేబుళ్లను ఎస్సై అభినందించినారు.

### రిజిస్ట్రేషన్ సేవలు

# నిలిపివేసినట్లు వస్తున్న వార్తలు అవాస్తవం

## - డీఐజీ రమేశ్ రెడ్డి

**సూర్య కామారెడ్డి/ నిజామాబాద్**

నిజామాబాదు ఉమ్మడి జిల్లాలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో సేవలు నిలిపివేసినట్లు వస్తున్న వార్తలు అవాస్తవమైనవని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ నిజామాబాద్ డీఐజీ రమేశ్ రెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ ప్రసూన గార్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని పది రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో సేవలు అందించడానికి అధికారులు సిద్ధంగా ఉన్నారని వారు పేర్కొన్నారు. కార్యా లయ సిబ్బంది ఎలాంటి బంద్లు పాటించడం లేదని స్పష్టం చేశారు. కొంద రు దస్తావేజు లేఖర్లు మాత్రమే సేవలు నిలిపివేసినట్లు వారి ద్రష్టికి వచ్చింది దానికి రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. జిల్లాలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాలన్నీ తెరిచి ఉన్నాయని కావున ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి నేరుగా సంబంధిత సబ్ రిజిస్ట్రార్లను సంప్రదించి యాదవిధిగా రిజిస్ట్రేషన్ సేవలు పొందవచ్చు అని వారు వెల్లడించారు.

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**సూర్య, పెద్ద కొడపగల్**



భారతదేశ మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని వడ్లం జడ్పీయచ్ఎస్ పాఠశాలలో బాలల దిన ోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. గురువారం వడ్లంలోని జడ్పీయచ్ఎస్ పాఠశాలలో చిల్డ్రన్ డే వేడు కల సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి హెడ్ మాస్టర్ లక్ష్మీవల్లభ రావు పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిన్నారులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. క్రీడ పోటీలను కూడా నిర్వహిం చగా గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్ర మంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లచ్చవ్వ, ప్రైమరీ పాఠశాల హెడ్ మాస్టర్ సత్యం, ఉపాధ్యాయులు సంగమేశ్వర్, నవీన్, శ్రీనివాస్, గణేష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల హక్కుల పరిరక్షణ ర్యాలీ

**సూర్య నాగిరెడ్డిపేట్**



స్వేచ్ఛగా పెరిగిన బాల్యం ప్రపంచ శాంతికి, సుస్థిరతకు బీజం లాంటిదని వదలపర్తి పాఠశాల ప్రధానోపాధ్యాయు డు వస్త్రాల రాజశేఖర్ అన్నారు. గురు వారం బాలల దినోత్సవం సందర్భంగా మండలంలోని వదలపర్తి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి బాలల హక్కుల పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలకు బాలల విద్యా హక్కు, పోషకాహారం పొందే హక్కు, రక్షణ పొందే హక్కు మొదలైన హక్కుల పట్ల అవగాహన కల్పించారు. నేటి బాలలే రేపటి పౌరులని, బాలల హక్కులను కాపాడు, భవిష్యత్తుకు భరోసా కల్పించు, బంగారు భారతం నిర్మించు అనే నినాదంతో ప్రతి ఒక్కరూ పిల్లల భవిష్యత్తును కాపాడాలని ఆయన కోరారు. అనంతరం ప్రాథమికోన్నత పాఠ శాలలో బాలల దినోత్సవ సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంతోష్, అనిత, ప్రమీల, హరీష్, అంగన్ వాడి టీచర్ లలిత, గ్రామ పంచాయతీ కార్యదర్శి అజీముద్దీన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను గడువులోగా పూర్తి చేయాలి

**సూర్య కమ్మర్పల్లి**



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కమ్మర్పల్లి మండల తహసీల్దార్, ఎంఎ డీవోలు ఎన్యుమరేటర్ లకు సూచిం చారు.గురువారం కమ్మర్పల్లి మండలం లోని ఉప్లూర్ ఆర్ఆర్ నగర్, హాసకొత్తూర్ గ్రామాలలో జరుగుతున్న సర్వేను వారు పరిశీలించారు. సర్వేకు ప్రభుత్వం నిర్దేశించిన గడువు ఈనెల 18 తేదీ రోజున ముగించాల్సి ఉందని ఈలోపున ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన అన్ని కుటుంబాలకు వద్దకు కచ్చితంగా వెళ్లి సరైన వివరా లను నమోదు చేసి సకాలంలో పూర్తి చేయాలని వారు పేర్కొన్నారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ప్రతి ఒక్క కుటుంబాన్ని వివరాలను నమోదు చేయాలని అన్నారు. నిర్దేశిత గడువులోగా ఏ ఒక్క కుటుంబం కూడా మిగిలిపోకుండా కృషి చేయాలని సూచించారు .ఈ కార్యక్రమంలో ఎంపీఓ, ఏపీఎం మరియు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సన్న రకం ధాన్యాన్ని పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి

**సూర్య నాగిరెడ్డిపేట్**



మండల కేంద్రంలోని నాగిరెడ్డి వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో గురు వారం మండల వ్యవసాయ అధికారి సాయి రమేష్ సన్న రకం వరి ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సన్న రకం వరి ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ చెల్లిస్తుందన్నారు. రైతులు తమ సన్న రకం వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించి లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రవి, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగేశ్వర్, స్థానిక రైతులు తదితరులు ఉన్నారు.